
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
సోమవారం 21 జులై 2025 పేజీలు 8







# అమ్మ ఆసరాతో..
## బంగారు భవితకు బాసట

- అమ్మ అసోసియేషన్ సహకారాన్నిసద్వినియోగం చేసుకోండి
- కష్టపడి, ఇష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి
- పేదరికం లేని సమాజ నిర్మాణానికే పీ4 విధానం
- అమ్మ స్ఫూర్తితో మరెందరో మార్గదర్శులు ముందుకురావాలి
- అమ్మ చూపే మార్గంతో బంగారు కుటుంబాలలో వెలుగులు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జులై 20, మేజర్ న్యూస్ :** వ్యాపారం, వాణిజ్యం, కళలు.. వంటి అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపు కలిగిన విజయవాడలో పేద కుటుంబాల పిల్లలు బాగా చదువుకొని, ఉన్నతంగా ఎదగడానికి ఆర్థిక సమస్యలు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో అమ్మ అసోసియేషన్ అందిస్తున్న ప్రోత్సాహం వెలకట్టలేనిదని, అమ్మ సహకారం చిన్నారుల బంగారు భవితకు బాసటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ (అమ్మ) ఆధ్వర్యంలో ఆదివారం మొగల్రాజపురం అమ్మ కళ్యాణమండపంలో పేద కుటుంబాల విద్యార్థులకు ఉపకారవేతనాల

మిగతా 7లో

# దళిత ద్రోహులు ఎవరూ..?



- ఎంపీ, ఎమ్మెల్యే తీరుపై దళితులు అసహనం !
- అంగబలం, అర్థ బలం, రాజకీయ బలంతో దళిత చైర్మన్ పీఠానికి ఎసరు..
- దళితులను అవమానించడంతో నిస్సహాయక స్థితిలో దళితులు

**జగ్గయ్యపేట జులై 20 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం ఓసీలకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తీరుపై దళితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎస్సీ మహిళ రిజర్వ్ అయిన విషయం అందరికీ విధితమే. కానీ కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థ రాజకీయాలకు దళితులు అవమానపాలు అయి నిరు త్సాహంగా ఉన్నారు. ఇది కేవలం అంగబలం, ధన బలం, రాజకీయ బలంతోనే దళితులను అణచివేచేందుకే కుట్ర పూరితంగా దళితులకు కేటాయించిన చైర్మన్ పీఠాన్ని మార్చి ఓసీలకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం ప్రకటించడం జరిగిందని వారు వాపోతున్నారు. దళితులను కేవలం ఓటర్లుగానే చూస్తున్నారు అనేదానికి చక్కటి నిదర్శనమే మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం మార్పు. కనుక దళితులు తమ ఓటుతోనే రాబోవు స్థానిక ఎన్నికల్లో దళిత ద్రోహులకు తగిన బుద్ధి చెప్పేందుకు గ్రామాలలో రహస్యంగా మంతనాలు జరుపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే సోషల్ మీడియా ద్వారా దళితులు రహస్యంగా సమావేశం ఏర్పాటు చేసుకొని వారి ఉనికిని చాటుకునేందుకు మంత నాలు జరిగినట్లుగా తెలుస్తోంది. చైర్మన్ పీఠం మార్పు కోసం చైర్మన్ అభ్యర్థికి ఎంపీ పూర్తి మద్దతుతో స్థానిక ఎమ్మెల్యే సిఫార్సులు సైతం ఇప్పించినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఈ విధంగా దళితులకు కేటాయించిన చైర్మన్ పీఠాన్ని మార్పు కోసం ఎంపీ ఎమ్మెల్యే మద్దతుతోనే మార్పు చేయడం జరిగిందని దళితులు అనుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డ్ చైర్మన్ పీఠం మార్పుపైనే జగ్గయ్యపేట నియోజ కవర్గంలోని అన్ని గ్రామాలలో చర్చ జరుగుతోంది.

### కేడీసీసీ పథకాలను
# రైతులందరికీ చేర్చండి
గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



వివరాలు 2 లో

### అక్షర శక్తి ముందు..
# తూటా శక్తి నిలవదు



- కవులు, రచయితలకున్న శక్తి అసమానం
- సృజనాత్మక రచనలో పోటీలు నిర్వహిస్తాం
- నేటి తరం కవులలో రచనా ప్రతిభను వెలికితీసేందుకు సమష్టి కృషి అవసరం
- ప్రణామం కవి సమ్మేళనంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** మేధో వికాసం మానవ ఉనికికి అంతిమ లక్ష్యం కావాలన్న

2

(మొదటిపేజీ తరువాయి)

## అక్షర శక్తి ముందు తూటా శక్తి నిలవలేదు..

డా. బీఆర్ అంబేద్కర్ సూక్తి. ని నిజం చేస్తూ భావి తరానికి వెలుగుబాట వేసేలా మంచి ఆలోచనలకు సలక్షణంగా అక్షర రూపమివ్వడం ఓ కళ అని.. అయితే నేటి తరంలో ఆ రచనా శక్తి, ఆసక్తి తగ్గుతోందని.. విద్యార్థి దశ నుంచే సృజనాత్మక రచనా నైపుణ్యాలను పెంచేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. విజయవాడ బందరు రోడ్డులోని డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం ఆవరణలో ఆదివారం మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ ఆధ్వర్యంలో 'ప్రణామం' కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ లక్ష్మీశ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కవులు, రచయితలకున్నశక్తి అసామాన్యమైనదని, వారి కలం నుంచి జాలువారిన అక్షర శక్తి ముందు తూటా శక్తి కూడా నిలవలేదని పేర్కొన్నారు. అర్థవంతమైన రచనలు సమాజ దిశను దశను మార్చుతాయని, సమాజంలోఎన్నో విప్లవాత్మక మార్పులకు కలం, గళమే కారణమని అన్నారు. నేటి తరంలో రచనా నైపుణ్యాలను పెంపొందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళిక ప్రకారం కృషిచేయడం జరుగుతుందని, ఇందుకు సంబంధించి ప్రత్యేక పోటీలు నిర్వహించి, ప్రోత్సహించనున్నట్లు వెల్లడించారు. ఎవరూ చదవడం లేదని రచయితలు బాధపడాల్సిన అవసరం లేదని.. మీరు రాయడం మానేస్తే చరిత్రలో తప్పకుండా శూన్యం ఏర్పడుతుందన్నారు. సమాజంలోని వివిధ సమస్యలపై రచయితల నుండి రచనలు ఆహ్వానించి ఉత్తమ రచనల్ని ఎంపిక చేసి వాటిని ఒక పుస్తకంగా ముద్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ బాధ్యతను మల్లెతీగ సాహిత్యసేవాసంస్థ తీసుకోవాలన్నారు. స్మృతివనం లాంటి గొప్ప ప్రదేశాల్లో ఇలాంటి గొప్ప సాహితీ కార్యక్రమాలు మరెన్నో జరగాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో సుప్రసిద్ధ కవులు శ్రీరామకవచం సాగర్, డా. ఎం.ప్రభాకర్, వ్యాఖ్యాన శిరోమణి వేముల హజరత్తయ్య గుప్తా, సీనియర్ జర్నలిస్ట్ ఘంటా విజయ్కుమార్, మల్లెతీగ కలిమిశ్రీ, బుక్ ఆఫ్ భారత్ రికార్డ్స్ డా. ఎస్ దుర్గాకుమార్ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని చొప్పా రాఘవేంద్రశేఖర్ పర్యవేక్షించగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన 80 మంది కవులు తెలుగు భాష, ప్రపంచశాంతి, పర్యావరణం, దేశభక్తి, సామాజిక చైతన్యం అంశాలపై కవితాగానం చేశారు. డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కవులు ప్రమాణం చేశారు.

## కేడీసీసీ పథకాలను రైతులందరికీ చేర్చండి



**గన్నవరం (హనుమాన్ జంక్షన్), జూలై 20, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షే మం కోసం కృష్ణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అమలు చేస్తున్న పథకాలను రైతులకు వివరించే బాధ్యతను కొత్తగా నియమితులైన పిఎసిఎస్ చైర్మన్ తీసుకోవాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. బాపులపాడు మండలంలో జనసేన నుండి కొత్తగా నియమితు లైన బాపూలపాడు గ్రామ పిఎసిఎస్ చైర్మెన్‌గా వడ్డీ శివ నాగేశ్వరరావు, కాకులపాడు చైర్మెన్‌గా యుజ్జవరపు శ్రీనివాసరావు, బిళ్ళనపల్లి చైర్మన్‌గా బెజవాడ వాసు, కొత్తపల్లి గ్రామ చైర్మన్ గా వడ్డీ అశోక్, నలుగురి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్డులోని కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యార్లగడ్డ మాట్లాడుతూ జిల్లా రైతాంగానికి మేలు చేసేందుకు కేడీసీసీ పలు పథకాలను అమలు చేస్తుందని వాటిని పిఎసిఎస్ చైర్మన్లు ఇంటింటికి తిరిగి రైతులకు వివరించాలని కోరారు. తాను కేడిసిసి చైర్మన్ గా సంవత్సరం కాలం పనిచేసిన సమయంలో రైతులకు విరివిగా రుణాలు ఇచ్చేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. కేడీసీసీ ద్వారా రైతుల పిల్లలకు విద్య రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో ప్రవేశపెట్టానని ఈ పథకం ద్వారా ఎంతో మంది విద్యార్థులు నేడు విదేశాలలో చదువుకుంటున్నట్లు గుర్తు చేశారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న చైర్మన్లు రైతులకు తల్లో నాలుకలా మెలుగుతూ వారికి చేరువ కావాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని కొత్తగా నియమితులైన పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బందితో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి రైతులకు మరింత ప్రయోజనం కలిగేలా చేపట్టాల్సిన పథకాలపై చర్చించనున్నట్లు చెప్పారు. కొత్తగా నియమితమైన చైర్మన్ లకు పాలనాపరమైన ఇబ్బందులు ఏమైనా ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని వీరికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో క్షణం ఖాళీ లేకుండా బిజీగా ఉన్నప్పటికీ తన విజయం కోసం హనుమాన్ జంక్షన్ వచ్చి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేనాని పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా యార్లగడ్డ మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షులు దయ్యాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టిడిపి నాయకులు మూల్పూరి సాయి కళ్యాణి, కొమ్మారెడ్డి రాజేష్, కాటూరి విజయభాస్కర్, బిజెపి నాయకులు మురళీధర్, చీమాట రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేలేరు గ్రామంలో జరిగిన పిఎసిఎస్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు.

# రైతులకు సాగునీటి సరఫరా కోసం కృషి చేస్తున్న డిసి చైర్మన్ రాటకొండ





**నందిగామ, జూలై 20, మేజర్ న్యూస్:** వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం ఆధారపడిన రైతులు ఆయా గ్రామాల నాయకులు సంబంధిత నీటి సంఘం నాయకులు,సంబంధిత అధికారులు సైతం ఎక్కడ ఈ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరుగును పడిపోతుందో అని ఆందోళన ఉండేది.గత ఐదు సంవత్సరాల కాలం లో నాటి ప్రభుత్వం లోని పాలకులు వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని రిపేర్ చేయించి పూర్తిస్థాయిలో నడపాలని ప్రయత్నించినా గాని ప్రభుత్వం నుండి సరైన చేయూత అందక స్థానిక పాలకులు ఆ స్కీమ్ ను నిర్వీర్యం చేశారు. గత 8 నెలల క్రితం డిసి చైర్మన్ గా హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్ చంద్రశేఖర్ పదవిలో వచ్చిన కాలం నుండే పదవి అలంకారంగా కాకుండా సేవకు ఉపయోగించాలని రైతుల సమస్యలపై ఎల్లప్పుడూ స్వర్గీయ దివంగత మంత్రి దేవినేని వెంకటరమణ, దివంగత ఎమ్మెల్యే తంగిరాల ప్రభాకర్ రావు, నీటి సంఘం నాయకులు రాటకొండ మల్లికార్జునరావు ల స్ఫూర్తితో కాలువల మీద ఎక్కువ పర్యవేక్షించేవారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం పై ఇప్పటికి వరకు సుమారు సొంత నిధులు 10 లక్షల వరకు ఖర్చు చేశారు. నాలుగు నెలల క్రితం వేదాద్రి ఎత్తిపోతల పథకం పై రాటకొండ చంద్రశేఖర్ స్థానిక నాయకులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు విషయం తెలియజేయగా ఏప్రిల్ 5వ తారీఖున మన నందిగామ నియోజకవర్గంలో గల చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో పి 4 కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి విచ్చేసిన సందర్భంలో స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమా, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, స్థానిక నేతల విన్నపం మేరకు వేదాద్రి పథకాన్ని మరల యధా స్థానంలో నెలకొల్పేందుకు కృషి చేయాలని కోరగా వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడం చకచకా జరిగిపోయాయి అదే సభలో 15 కోట్ల రూపాయల నిధులు విడుదల చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం జరిగింది.కానీ నాటి నుండి నేటి వరకు ఆ 15 కోట్ల రూపాయలకు సంబంధించిన బిల్లు ముందుకు నడవలేదు. శనివారం నాడు ఎంపీ కేశినేని శివనాద్, ఎమ్మెల్యే లు తంగిరాల సౌమ్య,శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)లు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి ఆ స్కీం పరిశీలనకు వచ్చారు.అక్కడ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆ స్కీము కు తాత్కాలిక మరమ్మత్తుల కొరకు తన నిధుల నుండి 30 లక్షల రూపాయలు నిధులను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

2020 సంవత్సరం నుండి వేదాద్రి ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తులు రావడం మొదలయ్యాయి అంతేకాకుండా కరెంట్ బిల్లులు చెల్లించకుండా కాంట్రాక్టర్లు ఉండటం కాంట్రాక్టర్లకు అప్పటి ప్రభుత్వాలు డబ్బులు అందించకపోవడం ఒకదానికి ఒకటి తోడయ్యాయి అప్పటికే రెండు మోటర్లు రిపేర్ లో ఉండగా మరో రెండు మోటర్లు ఆ సంవత్సరం ముగిసిన గాని తర్వాతి సంవత్సరానికి ఆ రెండు మోటర్లు కూడా రిపేరు రావడం ఆ స్కీం పూర్తిగా మసకబారిపోయింది మరమ్మత్తులు చేయాలన్న ప్రభుత్వం భారీ ఆర్థిక చేయుత ఇవ్వాల్సి ఉండటంతో ప్రభుత్వం నుండి చేయూత లేకపోవడం స్థానికనేకలు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉండిపోవాల్సి వచ్చింది.ఇక అంతే ఆ స్కీమ్ వినాశనం మొదలైంది కాంట్రాక్టర్లు కూడా ఒక్కొక్కరు ప్రక్కకు తప్పుకున్నారు.ప్రభుత్వం నుండి కరెంట్ బిల్లు చెల్లించే పరిస్థితి లేకుండా పోయింది అంతేకాకుండా మరమ్మత్తుల కారణంగా మోటర్లు ఆగిపోతే అప్పటి పాలకులు పట్టించుకోక పోవడంతో సదరు కరెంటు సప్లై ను నిలుపుదల చేయలేని పరిస్థితుల్లో సంబంధిత అప్పటి అధికారులు ఉండి పోవటం ఆ మొద్దు నిద్ర వలన ఆ కరెంట్ బిల్లు సైతం నేటికీ సుమారు 22 కోట్లకు పైగా పేరుకుపోవడం జరిగింది ఇటీవల కాలంలో నందిగామ కంచల మేజర్ కు డి సీ చైర్మన్ గా నందిగామ పట్టణ శివారు హనుమంతుపాలెం గ్రామానికి చెందిన రాటకొండ చంద్రశేఖర్రావు ఎన్నిక కావడం ఈ వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల ప్రక్రియ కొనసాగించవలసిన పరిస్థితి అనివార్యమైంది కారణమేమంటే ఈ డిసీ పరిధిలోనే ఈ స్కీం నడవడం దీని ద్వారా ఎక్కువ మంది రైతులు తమ పంటలు వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పై ఆధారపడి ఉన్నాయి అని ఈ గడిచిన 5 నెలల్లోనే అనేక మార్లు విన్నవించుకోవడం జరిగింది.ఇక అంతే సదర్ డి సీ చైర్మన్, పీసీ చైర్మన్ గా ఎన్నికైన కోట వీరబాబు తో కలిసి స్థానిక శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ను, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య)ను కలవడం జరిగింది. సంబంధిత అధికారులను వెంటబెట్టుకుని ఆ స్కీం ప్రాంతానికి చేరుకోవటానికి అనేక ప్రయాసలు పడి చేరుకోవాల్సి వచ్చింది కారణమేమీ అంటే దారి పొడుగునా కంచ పేరుకుపోయింది.అయినా పర్వాలేదు ఏం జరిగినా మన మంచికే అంటూ డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ ముందుగా సాగారు ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ను ఒప్పించడం జరిగింది అనుకోకుండా నందిగామకు ముఖ్యమంత్రి రావడం ఆయన ఆశలు మరింత చిగురించాయి.దేవుడు కరుణించిన పూజారి కరుణించనట్టు గా ముఖ్యమంత్రి నిండు సభలో 15 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసిన గాని అవి కార్యరూపం దాల్చలేనీ పరిస్థితులు ఏర్పడ్డాయి.పలువురు అధికారులను కలిసి ముఖ్యమంత్రి అందించిన చేయూత గురించి వాకబు చేయగా ఆర్థిక శాఖలో ఆగిపోయిందని తెలుసుకున్న ఆ డిసి చైర్మన్ ఆర్థిక మంత్రితో సత్సంబంధాలు కలిగిన ఆర్థిక మంత్రికి మిత్రుడైన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ను ఆ డీసీ చైర్మన్ స్థానిక నేతలతో కలిసి కలిశారు.అసలే వేదాద్రి ఎత్తిపోతల పథకం అంటే అమితమైన ప్రేమ గల మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు తనకి ఉన్న అనుభవంతో ఏదైనా మోటార్లను రిపేరు చేయించే అవకాశం ఉందేమో అనుకొని పరిశీలనకు మరుసటి రోజు వస్తాను ఏర్పాటు చేసుకోండి అని ఆ డిసి, స్థానిక నేతలకు చెప్పటం జరిగింది ఆ మరుసటి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ప్రతి గ్రామంలో సుపరిపాలన కార్యక్రమం మొదటి రోజు కావడం జరిగింది.సదరు నాయకుడు నందిగామ మండలం చెరువుకుంపాలెం గ్రామంలో సుపరిపాలన కార్యక్రమం నిర్వహణకు కూడా ఆహ్వానించారు ఆ కార్యక్రమం ముగించుకొని చెరుకుంపాలెం నుండి వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మోటార్ల వద్దకు స్థానిక నేతలు రైతులతో కలిసి దేవినేని ఉమామహేశ్వర వెళ్లారు పరిశీలించి చూసి అవాక్కయ్యారు.అక్కడ పరిస్థితులను చూసి స్థానిక రైతుల ఆవేదనలు అర్థం చేసుకొని వెంటనే స్థానిక నేతల సహాయంతో క్లీనింగ్ ప్రక్రియ మొదలుపెట్టారు అర్ధరాత్రి వరకు అక్కడే ఉండి క్లీనింగ్ ప్రక్రియను ప్రారంభించారు.మాజీ మంత్రి మాట విని మన రైతుల కోసమే ఆయన చెప్పేది అనుకుని స్థానిక నేతల ఆర్థిక సహాయంతో కొందరు రైతుల చేయూత తో ఒక్క మోటారు అయినా నడిపించాలని పట్టుదలతో ముందుకు సాగారు శుక్రవారం వరకు సుమారు పది పదిహేను లక్షల రూపాయల ఖర్చులు పెట్టి మోటార్లను ఒక



స్థితిలో ఉంచగలిగారు.దీనికంటే ముందు గత వారం రోజులుగా రోజు స్థానిక ఎమ్మెల్యేలను,ఎంపీని ఎట్టకేలకు పరిశీలనకు రావాలని పట్టుబట్టారు.సదరు నాయకులు వారికి షెడ్యూల్ బిజీగా ఉండటం వలన పరిశీలనకు రావడానికి సుముఖం గా లేకపోవడంతో తానే చూసుకుంటాను అంటూ కొన్ని సందేశాలను కొందరి ద్వారా ముఖ్య నేతలకు పంపించి పనులు మాత్రం ఆపకుండా చేపిస్తున్నారు.పట్టుబట్టిన విక్రమార్కుడు వలె డి సి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ గా ఒక్క మోటారు అన్న ఆడించి రైతులకు నీరు అందించాలని సంకల్పంతో నా నివాసం వేదాద్రి స్కీం వద్దే అంటూ ఉండిపోయారు.ఇక అంతే ఎట్టకేలకు విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్,స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలనకు వస్తాము ఏర్పాటు చేసుకోండి అని సందేశం పంపడంతో ఆయన ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.కానీ తూతూ మంత్రంగా ఈ సందర్శన జరుగుతుంది ఏమో అని ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొంత లోలోపల ఆందోళన చెందిన సదరు డిసి చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ మధ్యాహ్నం ఎంపి కేశినేని శివనాద్,ఎమ్మెల్యే ల మాటలు విన్నాక ఎక్కడలేని ఆనందంతో స్థానిక రైతులతో కలిసి ఆనంద వెలిబుచ్చారు.ఇక వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకాన్ని మరమ్మత్తుల ప్రక్రియను ఆపగలిగే వారే లేరులే అనే పరిస్థితిలో రైతులు కూడా చాలా ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు.ఎంపీ కేశినేని శివనాద్ కు, స్థానిక ఎమ్మెల్యేలు,విప్ తంగిరాల సౌమ్యకు,శ్రీరామ్ తాతయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమా, జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం లకు ప్రత్యేక ధన్యవాదాలు రైతులు సదరు డీసీ చైర్మన్ తెలియపరిచారు.వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకానికి పూర్వవైభవం వచ్చినట్లే అని రైతులు భావిస్తున్నారు.

# సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా చుండూరు సుబ్బారావు ఎన్నిక



నందిగామ, జులై 20, మేజర్ న్యూస్:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శిగా చుండూరు సుబ్బారావు సహాయం కార్యదర్శి లుగా కట్ట చామంతి ( నందిగామ) షేక్ గులామ్ మొహమ్మద్ ( వీరులపాడు) లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నందిగామలో నిర్వహించిన సిపిఐ నియోజకవర్గ మహాసభలో వీరు ఎన్నిక జరిగింది. కార్యవర్గ సభ్యులుగా సిపిఐ సీనియర్ నాయకులు వట్టి కొండ చంద్రమోహన్, వీర్లపాడు ఎంపీటీసీ సభ్యులు ఎం ప్రకాష్ రావు, బాలుసుపాటి రాంబాబు, మన్నెం నారాయణరావు, మన్నే హనుమంతరావు, షేక్ అబ్దుల్లా, పెర్నా రమణ, నరసింహారావు, బాలస్వామి, సురేష్, జిల్లేపల్లి తుఫాన్, పొల్నిడి నాగభూషణం, నారాయణ, ఉప్పుటూరీ అరుణ్ కుమార్, వాసిరెడ్డి రాధాకృష్ణ లతో పాటు 23 మందితో కార్యవర్గం ఎన్నిక జరిగింది. మహాసభ సందర్భంగా వేదాద్రి ఎత్తిపోతల పథకాన్ని తరగతిను పూర్తి చేయాలని, జగ్గయ్యపేట నందిగామ ప్రాంతంలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలని, పోలంపల్లి మునేరు ప్రాజెక్టు త్వరగా గతిన పూర్తి చేయాలని, నందిగామ ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, పేపర్ పరిశ్రమ ఏర్పాటు చేయాలని, కూడలి దాములూరు బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు పూర్తి చేసి బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.దివంగత సూర్యదేవర నాగేశ్వరరావు స్ఫూర్తితో రైతు సంఘ నాయకుడిగా నందిగామ జగ్గయ్యపేట ప్రాంతంలో రైతు సమస్యల పరిష్కారం కోసం విస్తృతంగా పనిచేసినటువంటి సుబ్బారావు శుభావులు రైతులకు న్యాయం చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని పలు ఉద్యమాల్లో కీలకపాత్ర నిర్వహించారు.శుభాబుల్ సుబ్బారావు గా గ్రామాల్లో రైతుల వద్ద పేరు గడించారు. పలు సమస్యల మీద ఇసుక గ్రావెల్ అక్రమ రవాణాపై, పరిటాల క్వారీ అక్రమ తవ్వకాలు ప్రమాదాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందనీ సుబ్బారావు ఎన్నిక పట్ల పట్టణంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

# వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల వలన ఎటువంటి నష్టమూ లేదు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్ల వలన ఎటువంటి ఇబ్బందులు లేవని పర్యవేక్షక ఇంజనీర్ ఎం సత్యానందం చెప్పారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని వారాలుగా స్మార్ట్ మీటర్ల ద్వారా అధిక బిల్లులు వస్తున్నాయని విద్యుత్తు వినియోగదారులలో ఇళ్లల్లో వదంతులు వ్యాపించాయన్నారు. దీనితో ఏపీ సిపిడిసిఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన ప్రత్యేక కమిటీని నియమించారన్నారు. ఈ కమిటీ గుణదల గన్నవరం వరలక్ష్మి నగర్ కొత్తపేట ఉయ్యూరు సుందరమ్మపేట పులిగడ్డ, ముత్యాలమ్మ సెంటర్ వంటి పలు ప్రాంతాలలో స్మార్ట్ మీటర్లతోపాటు అమర్చిన చెక్ మీటర్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ తనిఖీలలో కొత్తగా అమర్చిన స్మార్ట్ మీటర్లతో పాటు ప్రస్తుతం ఉన్న మీటర్ల రీడింగ్ ను పోల్చి విశ్లేషించడం జరిగిందన్నారు. 99.9 శాతం స్మార్ట్ మీటర్లు ప్రస్తుతం ఉన్న మీటర్లతో సమానమైన రీడింగును చూపించాయి అన్నారు. మిగిలిన మీటర్లలో రెండు శాతం కంటే తక్కువ స్వల్ప వ్యత్యాసం ఉందని అది కూడా అనుమతించదగిన పరిమితులోపే ఉందన్నారు. స్మార్ట్ మీటర్లు ఉన్న ప్రస్తుతం మీటర్లు వంటివి అయితే వాటికి అదనంగా కమ్యూనికేషన్ సదుపాయం ఉంటుందన్నారు. వినియోగదారులు రీడింగ్ల కచ్చితత్వం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్మార్ట్ మీటర్ల వలన అధిక బిల్లులు వస్తున్నాయని నమ్మవలసిన అవసరం లేదన్నారు. అవి అన్ని ఉత్తి వదంతులు మాత్రమే అన్నారు. మీటర్ రీడింగ్ లన్ని ఖచ్చితమైన తేదీకి రావడం వలన ఇప్పుడున్న మీటర్లు బిల్లింగ్ సమయం దాటి తీసిన రీడింగ్ వలన వచ్చే అధిక స్లాట్ బిల్లులను అరికట్టవచ్చు అన్నారు. స్మార్ట్ మీటర్లు అమర్చడం వలన వినియోగదారునికి ఎటువంటి ఖర్చు ఉండదని ఖర్చు అంతా విద్యుత్ సంస్థలు, విద్యుత్ మంత్రిత్వ శాఖ కేంద్ర ప్రభుత్వం కలిసి బరాయిస్తాయి అన్నారు.

# దశాబ్దాలు గడిచిన దశ మారని ప్రాంతాలు

**కంచికచర్ల జూలై 20 మేజర్ న్యూస్ :** కంచికచర్లలో దశాబ్దాలు గడిచినప్పటికిని దశ మారని కొన్ని ప్రాంతాలు కొద్దిపాటి వర్షానికి నీట మునిగి కొట్టుమిట్టాడు తున్నాయి. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి స్థానిక రామారావు ఆస్పటల్ రోడ్డు,కుమ్మరి పురుషోత్తం రోడ్డు నీట మునిగి కొద్దిపాటి జలపాతం గా దర్శనమిస్తున్నాయి.పంచాయతీ వారి అలసత్వంతో మురికి కాలువలు తీయక పోవడంతో ఈ ప్రాంతం జలమయంగా మారుతుంది.ఏళ్ల తరబడి ఈ ప్రాంతం



వారు మొరపెట్టుకున్నప్పటికీని స్థానిక పంచాయతీ అధికారులు, నాయకుల లో ఎటువంటి చలనం లేకపోవడంతో వీరి పరిస్థితి దయనీయంగా మారింది.కొద్దిపాటి వర్షం వర్షానికి సైతం ఈ ప్రాంతం జలమయంగా మారడంతో ఇక్కడ నివాసస్థల పరిస్థితి అధ్వానంగా తయారైంది. పంచాయతీ అధికారులు, నాయకులు కాసుల కోసం కాకుండా ఈ ప్రాంత ప్రజల సౌకర్యార్థం మురికి కాలువల పారుదాలను సక్రమం చేయాలని పలువురు కోరుతున్నారు.

# దీర్ఘకాలంగా ఉన్న మురుగు సమస్యకు పరిష్కారం ప్రారంభించిన ఎమ్మెల్యే

**పామర్రు జులై 20 మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన పామర్రు టౌన్ లో ఉన్న బాపూజీ పేట నుండి ఎన్.హెచ్ 65 వరకు డ్రైన్ నిర్మాణం సక్రమం గా లేకపోవడంతో ఎంతోకాలంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ ప్రాంతంలో దాదాపు 6వార్డులకు సంబంధించిన మురుగునీరు బయటకు పో కుండా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఐదు సంవత్సరాలు కాలంగా ఎటువంటి పరిష్కారం లేకపోవడంతో ప్రతిపక్షంలో ఉన్న సమ యంలో తెలుగుదేశం నాయకులు ప్రభుత్వ పాలకులపై ఆందోళన చేసినా ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా నేతృత్వంలో ఆదివారం డ్రైన్ పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లా డుతూ ఈ డ్రైన్ వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి గత ప్రభుత్వ పాలకుల మీద ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు చేశామని, అయినా దున్నపోతు మీద వాన పడ్డట్లు గతంలో చలనం లేని ప్రభుత్వం ఉందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 12 నెలల్లో నే బాధ్యతతో, దీర్ఘకాలి కంగా పేరుకుపోయి ఉన్న మురుగు సమస్యల పరిష్కారం చేయటమే కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రధానంగా 200 మీటర్లు పొడవుతో ఉన్న డ్రెయిన్‌లో ప్రోక్లైన్‌తో సిల్ట్ తొలగించి శాశ్వత పరిష్కారం దిశగా ఉన్న మురుగు అంతా క్లియర్ చేయించడం జరుగుతుందన్నారు. దీంతో పాఠశాల విద్యార్థినీవిద్యార్థులకు ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి పరిష్కారం చేయిస్తున్నామని తెలిపారు. పామర్రు టౌన్ లో ఎక్కడ మురుగు ఉన్నా, ఇళ్ల ముందు చెత్త ఉన్నా, ప్రతిరోజు శానిటేషన్ సి బ్బంది పర్యవేక్షించే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిస రాలు పరిశుభ్రంగా ఉండే విధంగా బాధ్యత మేము తీసుకుంటున్నామని, రాబో యే రోజుల్లో మ్యాజిక్ డ్రైన్ నిర్మాణం దిశగా ఆలోచిస్తున్నామని తెలిపారు. బాధ్యతతో ఉండి ప్రజా పక్షాన నిలబడి ఈ ప్రభుత్వం పరిష్కారం చేస్తుంది తప్ప గత పాలకుల్లాగా వాళ్ల స్వలాభం కోసం పనిచేయదని పేర్కొన్నారు. మేము బాధ్యతతో ఉండి త్రిశూల వ్యూహంతో ముందుకు వెళ్లడం జరుగుతోం




దన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నది సుత్తి వ్యూహం అని విమర్శించారు. సుత్తి వ్యూహం అంటే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయడం, తాకట్టుపెట్టి, తగలబెట్టి సంక్షేమమే ప్రధానంగా అన్ని వర్గాల ప్రజలను ముంచేసిందని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం అంటే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు, బిడ్డల భవిష్యత్తు కోసం భావితరాల కోసం, చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకుల కోసం పెట్టుబడులు వచ్చేట్లు చేయటం, దాని ద్వారా ఉద్యోగ, వ్యా పార అవకాశాలు కల్పించడం మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ము ఖ్యంగా సంక్షేమం, అభివృద్ధి, భావితరాల భవిష్యత్తు కలిసి సమాంతరంగా సాగే త్రిశూల వ్యహంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గాడి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడమే మా కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అని కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చాట్ల రమేష్, పరసా సుబ్రహ్మణ్యం, వీరంకి వెంకటేశ్వరరావు, కేదరాశిపల్లి శ్రీను, దాలిపర్తి ప్రసాద్, రామాంజనేయులు తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వినతుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని.. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.


## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈ నెల 21వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక –మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు డిఆర్ఓ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక– మీకోసం కార్యక్రమం జరుగుతుందని డిఆర్ఓ వివరించారు.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాల యాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీస్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు meekosam.ap.gov.in వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా డిఆర్ఓ కోరారు.

## మరమ్మత్తుల నిమిత్తం నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, జూలై 20, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో 11కేవీ పురుషోత్తపట్నం ఫీడర్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. సోమవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు పురుషోత్తపట్నం, కొండపావులూరు, గోపవరపు గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం గ్రామాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు. వ్యవసాయ కరెంటు ఉదయం 5 గంటల నుంచి 9 వరకు తదుపరి 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉంటుందని తెలియజేశారు.

## 30 పోలీస్ యాక్ట్ అమలలో ఉంది

**బందరు డీఎస్పీ చప్పిడి రాజా**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం సబ్ డివిజన్ వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ధర్నాలకు గాని, ర్యాలీలకు గాని, సమావేశాలకు గాని ఎలాంటి అనుమతి లేదు. ఒకవేళ ఏదైనా సమావేశం, ర్యాలీలు, ధర్నాలు నిర్వహించుకోవాలంటే తప్పనిసరిగా పోలీస్ వారి అనుమతి పొందవలెను. అనుమతి లేకుండా సమావేశాలు, సభలు నిర్వహించినట్లయితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అని డీఎస్పీ సీ హెచ్ రాజా తెలిపారు.

## విజ్ఞాన విహార విద్యార్థినికి గోల్డ్ మెడల్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** విద్యతోపాటు క్రీడలు ముఖ్యమేనని, స్పోర్ట్స్ కోటాలో ఉన్నత విద్యకు అవకాశాలు మెరుగుపడతాయని ప్రిన్సిపల్ నాగ సూర్య తేజ అన్నారు. స్థానిక శ్రీ విజ్ఞాన విహార పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని సనకా హేమశ్రీ జోనల్ స్థాయి షాట్ పుట్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి,వచ్చే నెలలో జరగబోయే స్టేట్ లెవెల్ కాంపిటీషన్స్ ఎంపికైన సందర్భంగా అభినందనలు తెలిపారు.. ఆదివారం అడ్డాడ అరబింద విజ్ఞాన విహార పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన పోటీలను విజేతను ఆ సంస్థ ప్రముఖులు బహుమతులతో సత్కరించారు. శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు తుంగల శ్రీనివాసరావు, అద్దంకి సురేష్ లను విజేతలను విజ్ఞాన విహార కమిటీ వారు అభినందనలు తెలిపారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం



**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండలం కోడూరు గ్రామంలో గల శ్రీ దానశక్తి ఆర్యవైశ్య ప్రార్ధన మందిరంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవనిగడ్డ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు, సింహాద్రి వికాస్ బాబు పాల్గొంటారు. కావున కోడూరు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

## అక్రమ అరెస్టులతో కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతోంది

**మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్**



**పమిడిముక్కల జులై 20 మేజర్ న్యూస్:** వైసిపి నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతుందని పమిడిముక్కల మండల వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్ విమర్శించారు. ఆదివారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మిథున్ రెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. లిక్కర్ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని మిధున్ రెడ్డిని అరెస్ట్ చేస్తే ఆనంద పడతారో ఏమో కానీ, ఇది నిలబడే కేసు కాదని పేర్కొన్నారు. కూటమి సర్కార్ పై మండిపడ్డ రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేయాలని చూస్తున్నారని, కూటమి కుట్రలో భాగంగానే మిథున్ రెడ్డిని ఇరికించాలని చూస్తున్నారన్నారు. తప్పుడు కేసులతో వైఎస్ఆర్సిపి నాయకులపై కేసులు పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎలాగైనా నీరుగార్చాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం ఇలాంటి తప్పుడు కేసులతో ఏ ఒక్క నాయకుడు భయపడే ప్రసక్తే ఉండదన్నారు. ఇది కేవలం చంద్రబాబు నాయుడు, లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకుల పై తప్పుడు కేసులు పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. నిజానికి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో తప్పుడు వాగ్దానాలు చేసి ఆ వాగ్దానాలను నిలబెట్టుకోలేక ఈ అరెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు మహేష్ పేర్కొన్నారు.

# రామకృష్ణ నాట్యమండలి స్వర్ణోత్సవ వేడుకలు మచిలీపట్నానికి ఆదర్శం





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఒక పౌరాణిక నాటక సమస్త 50 వసంతాలు పూర్తి చేసుకోవడం అపూర్వమైన విషయమని మచిలీపట్నం మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. 50 వసంతాలుగా మన సంస్కృతిని పరిరక్షిస్తున్న గొప్ప కళాకారుడు సమస్త నిర్వాహకులు జగన్మోహన్రావు అని ఆయన వ్యాఖ్యానించారు జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ సాంస్కృతిక వికాసంతోసమాజ వికాసం కలిగిస్తుందని అన్నారు. మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు మాట్లాడుతూ మానసిక ఆనందంతోపాటు ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని కలిగిస్తూ సామాజిక చైతన్య స్ఫూర్తిని రగిలించినటువంటి రామకృష్ణ నాట్యమండలి కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతూ జగన్మోహన్ రావుకి శతదా సర్వదా కృతజ్ఞతలు తెలిపారు. ప్రముఖ న్యాయవాది సాహితీ మిత్రుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో రామకృష్ణ నాట్యమండలి చేసిన కార్యక్రమాలు అభినందనీయమని మచిలీపట్నంలో పుట్టిన సంస్థ విశ్వవ్యాప్తంగా గుర్తింపు పొంగటం అభినందనీయమని అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ ధన్వంతరి ఆచార్య మాట్లాడుతూ కళలు ఆరోగ్యంతో పాటు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తాయన్నారు. నాట్యమండలి నిర్వాహకులు జొన్నలగడ్డ జగన్మోహన్రావు మాట్లాడుతూ నా ఊపిరి ఉన్నంతవరకు పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తూనే ఉంటానని, నిర్వహిస్తూనే ఉంటానని నేనే కాదు నా కుటుంబం మొత్తం కళా సేవకే అంకితమైందని చెప్పారు సభలో నాట్యమండలి కార్యదర్శి జొన్నలగడ్డ శ్రవణ్ కుమార్ , మచిలీపట్నం రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘ అధ్యక్షులు వేముల సూరిబాబు భావ తరంగిణి అధ్యక్షులు భవిష్య నాట్యమండలి అధినేత జగన్మోహన్రావు సామాజిక కార్యకర్త పివి ఫణికుమార్, కుటుంబ సభ్యులు జొన్నలగడ్డ సరస్వతి, సత్యవతి, శుభశ్రీలు పాల్గొన్నారు. మండలి 50 వసంతాల వేడుక సందర్భంగా ఐదుగురికి "విశిష్ట కళా సేవక్ పురస్కారాలను" బహుకరించి సత్కరించారు.

వ్యక్తిత్వ వికాస నిపుణులుడాక్టర్ విడి యాల చక్రవర్తికి జంధ్యాల రాధాకృష్ణ స్మారక పురస్కారం ప్రముఖ హార్మోనిస్టు కె. పరబ్రహ్మాచారికి గుత్తికొండ కోటేశ్వరరావు స్మారక పురస్కారం, విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ఘనాపాటికి ఆధ్యాత్మికవేత్త జొన్నలగడ్డ సుబ్రహ్మణ్య శాస్త్రి స్మారక పురస్కారం ప్రముఖ గాయని వై. రాధికా సుబ్రహ్మణ్యంకు అయినంపూడి వెంకటేశ్వరరావు స్మారక పురస్కారం ప్రముఖ రంగస్థలం నటులు పుప్పాల వీరాంజనేయులుకు డి.వి. సుబ్బారావు స్మారక పురస్కారం బహుకరించి సత్కరించారు. వేడుకల్లో భాగంగా యువటూరి ప్రసాద్ బాబు చా ణిక్యుడు ఏకపాత్రాభినయం ప్రదర్శించారు అనంతరం బాలనాగమ్మ నాటకం నుండి గాజుల కృష్ణమూర్తి నాయుడు ,మార్కాపురం గజలక్ష్మి లు మాయలు పకీరుబి సంగు సన్నివేశాన్ని అద్భుతంగా అభినయించి ప్రశంసలు అందుకు న్నారు. తొలుత నాట్యాచార్య ఏవేశ్వరపు పూర్ణచంద్రరావు శిష్య బృందంచే నృత్య ప్రదర్శనలు జరిగాయి జొన్నలగడ్డ సుబ్రహ్మణ్య శాస్త్రి శిష్యులు ఆశీర్వ చనం నిర్వహించారు. నాట్యమండలి వార్షికోత్సవాలను పురస్కరించుకుని మండలి అధినేత జగన్మోహన్రావు 20 మంది కళాకారులకు ఆర్థిక సహకారం అందించారు.

# ఉయ్యూరు మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



**పామర్రు జులై 20 మేజర్ న్యూస్:** ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా వారిని అభినందించారు. మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ కొండ ప్రవీణ్ కుమార్‌ను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే నూతన పాలకవర్గం సభ్యులకు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి పదవి కాలంలో మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అవసరమైన సహాయ సహకారాలను అందించి, మార్కెట్ కమిటీని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తో పాటు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు చింతపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం





**నందిగామ, జూలై 20, మేజర్ న్యూస్ :** కోనాయపాలెం గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామ సర్పంచ్, కూటమి నేతలతో కలిసి శుభారంభం చేశారు.ఈ వైద్య శిబిరం గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడం, ఆరోగ్య సమస్యలను ముందుగా గుర్తించి చికిత్స అందించడం లక్ష్యంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటంలో శ్రీ సత్యసాయి సేవా సమితి చేస్తున్న కృషిని కొనియాడారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. ఈ వైద్య శిబిరం ద్వారా అనేకమంది ప్రజలు ఉచితంగా వైద్య పరీక్షలు, సలహాలు, చికిత్స పొందే అవకాశం కలుగుతుంది. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆరోగ్య స్పృహను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి," అని ఆమె అన్నారు. వైద్య శిబిరంలో వివిధ వైద్య నిపుణులు పాల్గొని, సాధారణ ఆరోగ్య పరీక్షల నుండి ప్రత్యేక చికిత్సల వరకు అనేక సేవలను అందించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరంలో ఉచిత ఔషధాలు, రక్త పరీక్షలు, షుగర్, రక్తపోటు పరీక్షలు, ఇతర ముఖ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి.గ్రామ సర్పంచ్, కూటమి నేతలు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, శ్రీ సత్యసాయి సేవా సమితి సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

ఈ శిబిరం గ్రామస్థుల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో, సామాజిక సేవలో ఒక మైలురాయిగా నిలిచింది. తంగిరాల సౌమ్య నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిం చబడడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకొచ్చే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. తంగిరాల సౌమ్య భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను ప్రోత్సహించి,ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఉప్పుటూరి వాసుదేవరావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి ప్రసాద్, గుత్తికొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తారకరామా ఎత్తిపోతల పథకం నీరు దుర్వినియోగం

## కవులూరు రైతుల ఆందోళనతో దిగివచ్చిన బిల్డ్ టెక్ కంపెనీ యాజమాన్యం - నాలుగు ప్రధాన డిమాండ్లతో రైతుల ఆందోళన





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని కవులూరు గ్రామానికి చెందిన ఎన్సిఎల్ బిల్ టెక్ కంపెనీ భారీ వాహనాలు నడపడంతో గ్రామంలోని రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని రైతులు ఆందోళన చేపట్టారు రోడ్డు పక్కన భారీ వాహనాలు పార్కింగ్ చేయడంతో రైతులు వ్యవసాయ పనులకు వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇకపై కంపెనీలోనే పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తారకరామా ఎత్తిపోతల పథకం నీటిని అక్రమంగా కంపెనీ వాడుకుంటున్నారని వారు తెలిపారు రైతుల కోసం తారకరామా ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీరు అందిస్తుంటే సాగుకి ఉపయోగించాల్సిన 10 సంవత్సరాల గా నీటిని అక్రమంగా కంపెనీ యాజమాన్యం వాడుకుంటున్నప్పటికీ సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా అటువైపు చూడట్లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్సీఎల్ బిల్ట్ టెక్ కంపెనీ యాజమాన్యం కవులూరు గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గ్రామస్తులు మోసం చేసి పది సంవత్సరాలుగా సి ఎస్ ఆర్ నిధులు కింద నిధులు విడుదల చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఎన్సీఎల్ బిల్డ్ టెక్ కంపెనీ సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేసి గ్రామంలో ధవసరమైన రోడ్లన్నీ బాగు చేయాలని లేదంటే ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు కంపెనీ యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేదంటే సోమవారం నుండి కవులూరు గ్రామ ప్రజలు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గుర్రపు డెక్క తొలగింపుకు రూ 27.29 లక్షలు నీటి మూటలేనా ?



- రాష్ట్ర రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ
- రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ గుర్రపు డెక్క సమస్య
- ప్రతి వంతెన వద్ద పెద్ద మిషన్తో గుర్రపుడెక్కను తొలగించాలి...
- యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలిగించి, రైతులకు శాశ్వత పరిష్కారం చూపాలి...

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఈ గుర్రపుడెక్క సమస్య ఏర్పాడిందనీ రాష్ట్ర రైతు సంఘం నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ ఆదివారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల్లో గుర్రపుడెక్కకు, తూటకాడ, బొక్కనకాడ, గుర్రపుడెక్క పిచికారి చేయాల్సిన పనుల చేయకపోవటమే ఈ నిర్లక్ష్యానికి కారణమనీ ఆయన అన్నారు. ఈ నామమాత్రపు వర్షానికే నారుమడులు, నాట్లు వేసిన చేలల్లో ఇలా 3 అడుగులు చుక్క తెల్లుడుతో ముంపుకు గురికావటం ఎంతో బాధాకరమనీ ఆయన అవేదన చెందారు. నాట్లు వేసిన ప్రతి రైతు మమారు. రూ.15 వేల వరకు నష్టపోయారన్నారు. వ్యవసాయ నాట్లు సమయంలో ఈ విపత్తు రావటం చాలా దురదృష్టకరమన్నారు. యుద్ధప్రాతిపదికన ప్రతి వంతెన వద్ద పెద్దమిషన్లు పెట్టి గుర్రపుడెక్కా, బొక్కనకాడ, తూటుకాడ త్వరిత గతిన తొలిగించాలన్నారు. అలాగే తూతూ మంత్రంగా ఒక్క చిన్న మిషన్తో గుర్రపుడెక్కా తొలగించటం రైతు కన్నీళ్లు తుడవటం కాదనీ, మండిపడ్డారు. ఈ గుర్రపుడెక్కా, తూటకాడ, బొక్కినకాడ కేటాయింయిన రూ.27.29 లక్షల నిధులు గుత్తేదారుడు ఏమిచేశాడనీ, అది నీటిపాలేనా అని మండిపడ్డారు. రైతు సమస్యలు తీర్చటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందనీ ఆరోపించారు. ముందు రైతు సమస్యలు తొలగించి క్రింద పొలాల సాగుకు నీరు అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. మాజేరు, పొలుగులగండి.. దాలిపర్రు, బిరుదుగడ్డ, దేవరకోట, నేతగానిపల్లె, కొడాలి గ్రామాల వద్ద ప్రతి వంతెన వద్ద ఒక్కో మిషన్ పెట్టి ఈ గుర్రపుడెక్కను యుద్ధప్రాతిపదికన తొలగించాలని రాష్ట్ర రైతు సంఘం నాయకులు హనుమానులు సురేంద్రనాథ్ బెనర్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు రైతులు నక్క శ్రీనివాసరావు గోగినేని రత్తయ్య రాష్ట్ర రైతు సంఘం అవనిగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు వేమూరి రత్నగిరిరావు రైతులు నక్క శ్రీనివాసరావు గోగినేని రత్తయ్య, నాగరాజు తదితర రైతులు పాల్గొన్నారు

# నమ్మితాలగుంటలో సుపరిపాలన - తొలి అడుగులో ఎమ్మెల్యే



**పమిడిముక్కల జులై 20 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం కూడేరు శివారు నమ్మితాలగుంట గ్రామంలో జరిగిన సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో గ్రామములోని ప్రధాన సెంటర్లో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తున్నామని, ఇప్పటికే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామన్నారు. అంతేగాక తల్లికి వందనం పేరుతో చదువుకునే పిల్లలందరికీ నగదు బదిలీ చేశామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే ఇచ్చిన హామీల లో భాగంగా పింఛను పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా దాదాపుగా అన్ని పథకాలను ఇప్పటికే అమలు చేశామని, ఈ నెలలోనే రైతులకు వ్యవసాయ సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం నిధులను కేంద్ర ప్రభుత్వం నిధులతో కలిపి అందించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రతి గ్రామంలోనూ సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు. రానున్న కాలంలో అన్ని రోడ్డులను కూడా సిసి రోడ్లుగా మార్చే ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా స్థానిక నాయకుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటిని పరిష్కరింప చేసుకోవాలని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అలాగే స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ప్రభుత్వం గత ఏడాది కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు తో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పామర్రు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్ఐ



**పామర్రు జులై 20 మేజర్ న్యూస్ :** పామర్రు పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు ఆదివారం ఎస్సై వి. రాజేంద్రప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షణిక ఆవేశం జీవితాలను నాశనం చేస్తుందని, ఒక నిమిషం పాటు ఆలోచిస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ప్రతి ఒక్కరు తమ జీవితాలను మార్చుకోవడం ద్వారా మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

## పెదపారుపూడిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్



**పెదపారుపూడి జులై 20 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి పోలీస్ స్టేషన్ వద్ద మండలంలోని రౌడీషీటర్లకు ఏఎస్ఐ ప్రకాశరావు ఆదివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే గొడవలకు, ఇతర సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఆ కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా జీవితాలను మరింత చేసుకోవద్దని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలగడం ద్వారా ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో ఉన్నట్లుగా తమకు నమ్మకం కలిగితే వారిపై ఉన్న రౌడీషీట్లను కూడా ఎత్తివేస్తామనే విషయాన్ని గుర్తించి మసులుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలో కోడిపందాలు, జూదం వంటివి నిర్వహించినట్లయితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శుక్లముల వైద్యశిబిరం, ఉచిత హోమియో వైద్యశిబిరం నిర్వహించారు. కంటి వైద్యశిబిరంలో డాక్టర్ మోహనరావు 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 20 మందికి శుక్లముల ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వీరికి 22వ తేదీ విజయవాడలోని అమరావతి కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. హోమియోపతి వైద్యశిబిరంలో డాక్టర్ మణికంట 70మందిని పరీక్షించగా ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలను క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మాజేటి అమరవాణి, గోళ్ల వెంకటరత్నం, కోశాధికారి జూపూడి కిరణ్, దింటకుర్తి జ్యోతి, ఉరిమి సువర్చల, ఉరిమి రమేష్, తమ్మన సతీష్, మలిశెట్టి చెంచురాములు, నంబూరు కుసుమ, కూరపాటి గుప్తాలను పర్యవేక్షించి సేవలు అందించారు.

## మోపిదేవిలో భారీ వర్షం...



**మోపిదేవి మేజర్ న్యూస్ :** మండలంలో పలు ప్రాంతాల్లో ఆదివారం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారి దట్టమైన మేఘాలు అల్ముకుని చల్లపల్లి మోపిదేవి అవనిగడ్డ మండలాల్లో వర్షం కురిసింది పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి దీంతో వాహనదారులు చిరు వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు మెట్ట ప్రాంతం పంటలు దెబ్బతింటాయని రైతులు అంటున్నారు.

## భుట్టోను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు. మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గాజుల మురళీకృష్ణ (భుట్టో) కుమార్తె లాస్య శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం మండల పరిధిలోని వేకనూరు శివారు గాజులవారిపాలెంలో మురళీకృష్ణ గృహానికి అవనిగడ్డ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు వెళ్లి పరామర్శించి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జడ్పీటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ. వేకనూరు ఎంపీటీసీ వర్రె నరేష్, అవనిగడ్డ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు చింతలపూడి బాల భాస్కర్. వైసిపి సీనియర్ నాయకు గరికపాటి వెంకట కృష్ణారావు లతోపాటు పలువురు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొండయ్య మృతికి ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెరువు మాధవరం గ్రామ వాస్తవ్యులు చల్లా కొండయ్య ఇటీవల మృతిచెందారు. ఎన్డీఏ కూటమి నేత, బీజేపీ జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు చల్లా నాగమల్లేశ్వరరావు కి కొండయ్య స్వయానా తాత ఈ విషయం తెలుసుకున్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు, ఆదివారం చెరువు మాధవరం గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి, చల్లా కొండయ్య సంస్మరణ కార్యక్రమం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలకు ఎమ్మెల్యే పరామర్శ





**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని చెరువు మాధవరం గ్రామానికి చెందిన ఇరువురు తెలుగుదేశం నాయకు లను మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆదివారం పరామర్శించారు. చెరువు మాధవరం గ్రామ సర్పంచి భర్త, తెదేపా నాయకులు రాము,, టీడీపీ నాయకులు, తెదేపా గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు బళ్ళ సాంబశివరావు ఇటీవల అనారోగ్యానికి గురై వైద్య చికిత్సలు పొంది, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వారివురిని పరామర్శించి, వారి యోగక్షేమాలపై ఆరా తీశారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని వారికి సూచించారు. వారు సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధికి బ్యాంకులు కృషి చేయాలి




**గుడ్లవల్లేరు జూలై 20 మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో రైతుల అభివృద్ధికి బ్యాంకులు పని చేయాలని గుడివాడ బ్యాంకు ఉద్యోగుల సంఘ సెక్రటరీ సిహెచ్.లభయ ఆంజనేయస్వామి డిమాండ్ చేశారు. బ్యాంకులను జాతీయం చేసి 56ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని గుడివాడ బ్యాంకు ఉద్యోగుల సంఘం తరుపున హాస్పటల్‌లో రోగులకు పండ్లు, రొట్టెలను అందించారు. ఇంకా గ్రామణ ప్రాంతాలలో పూర్తి స్థాయిలో బ్యాంకుల సేవలు అందడం లేదన్నారు. వివిధ బ్యాంకులకు సంబంధించిన శాఖలను గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభించి సేవలు అందించాలని కోరారు. తద్వారా వ్యవసాయ సాగుకు బ్యాంకుల నుంచి అందించే రుణాల కారణంగా రైతులు త్వరితగతిన అభివృద్ధి చెందుతారన్నారు. ఆ సంఘ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊర చెరువు నాశి రకం పనులతో స్థానికులు అవస్థలు




**వాస్తవానికి పనికి అయిన ఖర్చు సగం లోపేనని వాదనలు..**

**అల్ట్రా టెక్ వారి నగదు సొమ్ము తోనే పనులను పూర్తి చేసి నాశి రకం నిర్మాణాలను చేపట్టారనే వాదనలు**

**జగ్గయ్యపేట జులై 20 మేజర్ న్యూస్ :** రాజమార్గం ద్వారా టెండర్ దారునికి రెడ్ కార్పెట్ పరచి దోచి పెడుతుందని సిపిఐ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు విమర్శించారు. పట్టణ మధ్యలో ఉన్న ఊర చెరువు సుమారు 304 ఎకరాల ఆయకట్టు సాగు అగుతున్నది. చెరువులో నీటి నిల్వ వలన పట్టణ భూగర్భ జలాలు సామర్థ్యం సైతం పెరుగుతుంది. పట్టణ ప్రజా శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని ఊర చెరువు చుట్టూ ఉన్న గట్టు ను పటిష్ట పరచటం, గోడ, లైటింగ్, చెట్లు పెంచడం, కల్వర్టు ల నిర్మాణ పనులు చేయుటకు జగ్గయ్యపేట పురపాలక సంఘం వారు సంబంగి శ్రీనివాసరావు కి టెండర్ ద్వారా కేటాయించడం జరిగినట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణంలో అల్ట్రా టెక్ సిమెంట్ కర్మాగారం యాజమాన్యం వారు సుమారు ఒక్క కోటి రూపాయలు నగదును పనులకు అందించినట్లు తెలుస్తుంది. డిస్ట్రిక్ మైన్స్ ఫౌండేషన్ ట్రస్టు నుండి రెండు కోట్ల రూపాయలు, ఈ టెండర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ (పిహెచ్) విజయవాడ ద్వారా సుమారు 35 లక్షల రూపాయల, యస్. యఫ్. టి ద్వారా మొత్తంగా సుమారు 5 కోట్ల రూపాయల పనులను టెండర్ దారునికి అప్పగించడం జరిగినట్లు సమాచారం. కానీ వాస్తవాలను పరిశీలిస్తే టెండర్ దారుడు చేసిన ఒప్పంద పనులలో నాశి రకం, అసంపూర్తిగా, అవగాహన లేకుండా పనులను పూర్తి చేసారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనితో ఊర చెరువు ని ఆనుకొని నివసిస్తున్న ప్రజలు చిన్న వానకి సైతం గోడ వెంబడి నీరు నిల్వ ఉండటం, పూర్తి స్థాయిలో చెరువులో నిర్మించని పటిష్ట గట్టుకి అంచుల వల్ల అటు ప్రజలు, ఇటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి స్థాయిలో పర్యావరణాన్ని కాపాడటం కోసం చెట్లను పెంచలేదని, స్ట్రీట్ లైట్స్‌ని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయలేదనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత పెద్ద అభివృద్ధి పనులలో నాణ్యతా లోపం కనబడుతున్న సంబందిత అధికారులు టెండర్ దారునితో కుమ్మకైయ్యారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సుమారు 5 కోట్ల పనులలో టెండర్ దారుడు అల్ట్రా టెక్ సిమెంట్ యాజమాన్యం ద్వారా తీసుకున్న సుమారు కోటి రూపాయల నగదుతో, 50 లక్షల రూపాయల ఖర్చుతో నాశి రకం పనులను పూర్తి చేసారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇటువంటి నాశి రకం పనులకు ప్రభుత్వ, ప్రజల సొమ్మును టెండర్ దారుణానికి అప్పనంగా అధికంగా నగదును అధికారులు చెల్లించడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నాయి. దీని పై కొందరు వ్యక్తులు హై కోర్టును సైతం ఆశ్రయించారని తెలుస్తుంది. నాశి రకం పనులు పూర్తి చేసిన టెండర్ దారుణానికి పెండింగ్ నగదును చెల్లించాలని జగ్గయ్యపేట మున్సిపల్ అధికారులు అత్యుత్సాహాని ప్రదర్శిస్తున్నట్లు ఉంది. ఇటువంటి నాశి రకం పనులను అంచనా వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వ, ప్రజా ధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలని, అవగాహన లేని ఇంజనీరింగ్ అధికారుల వల్ల ఇటువంటి నిర్మాణాల వల్ల పడుతున్న స్థానిక ప్రజల అవస్థలను పరిశీలించాలని, పట్టిష్టం లేని గట్టు నిర్మాణం వల్ల చెరువుకి అలుగు వచ్చి భవిష్యత్తులో గండి పడే పరిస్థితులు ఏర్పడవచ్చునని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దీనిపై జరిగిన అవినీతి పై విచారణ చేపట్టి దీనికి కారకులైన సంబంధిత వారి పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీని పై సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కంచే చేను మేసినట్లుగా ప్రభుత్వం, ప్రజల సొమ్ము అభివృద్ధి పేరుతో జగ్గయ్యపేట మున్సిపాలిటీ పాలక మండలి అధికారులు అప్పనంగా టెండర్ దారునికి రాజమార్గం పేరుతో రెడ్ కార్పేట్ పరచి దోచిపెడుతున్నారని ఆరోపించారు. దీని పై ప్రభుత్వం న్యాయ విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





# దేవరకోట గుండేరు వంతెన పై రైతులు ధర్నా



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్య కారణంగా నీట మునిగిన ఆకుమడులు నాట్లు వేసిన పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని అందే జగదీష్ డిమాండ్ చేశారు. ఘంటసాల – దేవరకోట గ్రామాల ప్రధాన రహదారిపై గుండెరు వంతెన పై బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అందె జగదీష్ ఆధ్వర్యంలో చిన్న, సన్నకారు రైతులతో కలసి ఆదివారం ధర్నా నిర్వహించారు. జగదీష్ మాట్లాడుతూ గుండెరుడ్రైన్లో గుర్రపు డెక్క, తూడు కాడ భారీగా అలుముకోవడంతో మొన్న కురిసిన భారీ వర్షానికి మురుగు కాలువ ప్రవహించే పరిస్థితి లేదన్నారు. దేవరకోట గుండేరు వంతెన వద్ద గుర్రపు డెక్క, తూటకాడ పట్టివేసి నీరు ఎగతట్టి వంతెనకు దిగువ భాగంలో ఉన్న దిబ్బ పొలాలు, చిట్టూర్పు పొలాలు, మూల గొంది, మొదలు పొలాలన్నీ ముంపుకు గురయ్యాయని తెలిపారు. ఆయా పొలాల్లో ఆకుమడులు, నాట్లు వేసిన పొలాలు పూర్తిగా నీట మునిగాయని తెలిపారు. ఈ విషయమై రెండు మూడు రోజులుగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తుంటే అధికార యంత్రాంగం నిమ్మకునీరు ఎత్తినట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. రైతు అనేక కష్టాలు పడి ఆకుముళ్ళు పోసుకుని నాట్లు వేసుకునె సందర్భంలో ఈ విధంగా డ్రైన్లు సరిలేక మురుగు ఎగదట్టి వ్యవసాయం దెబ్బతిని రైతు ఆర్థిక వ్యవస్థను కుదేలు చేస్తుందన్నారు. నష్టపోయిన ఒక్కో రైతుకు ఎకరాకు రూ. 10 వేల నుంచి 20 వేల వరకు నష్టపోయిన పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి గుండేరు పరి వాహక ప్రాంతంలో ఉన్న వంతెనల వద్ద పేరుకుపోయిన గుర్రపుడెక్క, తూటు కాడ మొదలగు వ్యర్థాలను మిషన్ల ద్వారా తొలగించి సక్రమంగా మురుగుపారుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని రైతుల తరుపున జగదీష్ డిమాండ్ చేశారు. రైతులు రామచంద్రబాబు, వెంకటేశ్వర రావు, అజయ్ కుమార్, సన్న, చిన్న కారు రైతులు పాల్గొన్నారు.



## వాహనదారులకు సరైన పత్రాలు లేకపోతే జరిమానా తప్పనిసరి

**కంచికచర్ల జూలై 20 మేజర్ న్యూస్ :** వాహనదారులు వాహనాలకు సంబంధించి సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినట్లయితే జరిమానాలు తప్పవని కంచికచర్ల ఎస్సై బి రాజు హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనాలను, ఆటోలను ఆయన తనిఖీ చేశారు. దీనిలో భాగంగా వాహనదారులతో ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలకు సంబంధించిన ఆర్ సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు లేనట్లయితే జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు ప్రయాణించినట్లయితే చర్యలు తప్పవు అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారిపై వారి తల్లిదండ్రులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్యాన్స్ కాంపిటీషన్స్ పోస్టర్ రిలీజ్ చేసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ




**విజయవాడ మేజర్ న్యూస్ :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛ విజయవాడ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అవగాహన పెంచేందుకు డ్యాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఆదివారం సాయంత్రం హరిత బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొని పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఆదివారం జూలై 27న హరిత బెరం పార్క్ లో డాన్స్ కాంపిటీషన్స్ ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రతి వయసు గల వారికి వివిధ కేటగిరీలు ఉంటాయని, మొదటి క్యాటగిరిలో 6 కంటే తక్కువ వయసు, ఏడు నుంచి పది వయసుగల వారు రెండో కేటగిరీ, 11 నుండి 15 వయసు గల వారు మూడో క్యాటగిరి, 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారు నాలుగో కేటగిరీలో డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోలో, గ్రూప్ పర్ఫామెన్స్‌లు క్లాసికల్, జనరల్ క్యాటగిరిలలో ఈ పోటీ కేటగిరీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు విజయవాడ నగర పాలక సంస్థ వారి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన పోస్ట్ లో ఉన్న రిజిస్ట్రేషన్ లింక్‌ను క్లిక్ చేసి, వివరాలు నింపి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. లేదా కోడ్‌ని స్కాన్ చేసి రిజిస్టర్ చేసుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె.చైతన్య, వెస్ట్ ఎమ్మార్వో షేక్ ఇంతియాజ్, విజయ వాడ నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పీహెచ్.డి సాధించిన మధుమేహ వైద్యనిపుణులు డాక్టర్ శ్రీకాంత్

### నిమ్మగడ్డ నుంచీ ప్రముఖ మధుమేహ వైద్యునిగా ఎదిగిన శ్రీకాంత్

### మధుమేహ రోగుల్లో దృష్టిలోపాలపై విస్తృత పరిశోధనలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలం నిమ్మగడ్డ గ్రామానికి చెందిన ప్రముఖ మధుమేహ వైద్యనిపుణులు డాక్టర్ మెడెంపూడి శ్రీకాంత్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచీ పిహెచ్.డి పూర్తిచేశారు. మధుమేహ దృష్టిలోపాలపై విస్తృత పరిశోధనకు పిహెచ్.డి డాక్టరేట్ను అందుకోనున్నారు. ఈమేరకు విశ్వవిద్యాలయ 0 నుండి పిహెచ్.డి డిగ్రీ అవార్డు ప్రదానం జరిగింది. చల్లపల్లి మండలంలోని చిన్నగ్రామం నిమ్మగడ్డలో వ్యవసాయ కుటుంబంలో రాజేంద్రప్రసాద్–లక్ష్మీకుమారి దంపతులకు జన్మించిన శ్రీకాంత్ ప్రముఖ మధుమేహ వైద్యునిగా ఎదిగి పేరు ప్రఖ్యాతులు సాధించారు. వైద్యునిగా ప్రజలకు సేవలందిస్తూ శాస్త్రీయ పరిశోధనలో పిహెచ్‌డి డాక్టరేట్(బయోకెమిస్ట్రీ) సాధించి స్వగ్రామానికి గర్వకారణం గా నిలిచారు. దీర్ఘకాలిక టైపు 2 మధుమేహ రోగులలో డయాబెటిక్ రెటినోపతికి సంబంధించిన బాహ్య, అంతర్గత ప్రమాద కారకాలు, జన్యు వ్యత్యాసాల మూల్యాంకనముపై పరిశోధన చేశారు. విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ డా.ఎం. సుబ్బారావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తిచేశారు.

**పిహెచ్.డి డిగ్రీ ఎంతో గర్వకారణం డాక్టర్ శ్రీకాంత్**

పిహెచ్.డి డిగ్రీ నాకు ఎంతో గర్వకారణం. ప్రతి రోజూ మధుమేహ రోగులను చూసే డాక్టరుగా డయాబెటిక్ రెటినోపతి వల్ల రోగులు ఎదుర్కొంటున్న కష్టాలు నా దృష్టికి వచ్చాయి. అందుకే ఈ సమస్యపై లోతుగా పరిశోధిం చాలనుకున్నాను. పరిశోధనలో బయోకెమికల్ మార్పులు, జీవనశైలి, జన్యు ప్రభావాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకున్నాను. నాకు అభిమానం కలిగించే విషయం ఏమిటంటే ఈ ఫలితాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉపయోగపడేలా ఒక రిస్క్ కేలిక్యులేటర్ రూపంలో తయారుచే యటం. ఈ ప్రయాణంలో నాకు మార్గనిర్దేశనం చేసిన గైడ్ డాక్టర్ సుబ్బారా వు, నా కుటుంబానికి, సహచరులకు ధన్యవాదాలు. ఈ గౌరవం నాకు స్ఫూర్తిని ఇచ్చింది. ఇంకా ఎక్కువమందికి సేవచేయాలన్న తపనను కలిగించింది.

# అమ్మ ఆసరాతో బంగారు భవితకు బాసట

(మొదటిపేజీ తరువాయి)



పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్.. ఆటోమొబైల్ రంగం లో పనిచేసే కుటుంబాలను అమ్మలా ఆదరిస్తోందని, మూడు దశాబ్దాలుగా క్రమంతప్పకుండా చిన్నారులకు ఉపకారవే తనాలు అందించడం ఎందరికో స్ఫూర్తినిస్తోందన్నారు. ఈ ఏడాది 408 మందికి రూ. 16.50 లక్షలు ఉపకార వేతనాలతో పాటు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం గౌరవ ముఖ్యమంత్రి పీ4 విధానాన్ని తీసుకొచ్చారని.. దాదాపు 300 బంగారు కుటుంబాలకు మార్గదర్శులుగా వ్యవహరించి, ఆ కుటుంబాలను అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు అమ్మ అసోసియేషన్ ముందుకురావడం అభినందనీయమని.. ఈ స్ఫూర్తితో మరింత మంది వ్యక్తులు, ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు మార్గదర్శు లుగా ముందుకురావాలని కోరుతున్నట్లు తెలిపారు. జిల్లాలో 86 వేల బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఈ కుటుంబాలే భవిష్యత్తులో ఏదో ఒక రోజు మార్గ దర్శులు స్థాయికి ఎదిగేలా చేయూతనివ్వాలన్నారు. తమ కుటుంబం వెనుక ఓ పెద్ద మనిషి ఉన్నారనే ధైర్యమే పేద కుటుంబాలకు పెద్ద భరోసా అని.. ఆ ధైర్యమే వారిని ముందుకు నడుపుతుందన్నారు. అవసరమైన వైద్య సేవలు అందించడం, మొగల్రాజపురంలోని బోయపాటి శివరామకృష్ణయ్య మునిసిపల్ పాఠశాలను దత్తత తీసుకుని సకల సౌకర్యాలు కల్పించడం, నాణ్యమైన విద్య అందేలా ప్రోత్సహించడం, విపత్తుల సమయంలో సహాయకార్యక్రమాలు చేపట్టం ఇలా అమ్మ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

**మాదక ద్రవ్యాలు, ప్లాస్టిక్ వినియోగంపైనా అవగాహన కల్పించండి**

మాదక ద్రవ్యాలు మనిషి జీవితాలను, కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తాయని, అదేవిధంగా విచ్చలవిడిగా ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణంతో పాటు మనిషి ఆరోగ్యానికీ పెను ప్రమాదం ఉంటుందని కలెక్టర్ లక్ష్మీశ అన్నా రు. ఈ నేపథ్యంలో అమ్మా అసోసియేషన్ ద్వారా మాదకద్రవ్యాల దుష్పరిణా మాలు, ప్లాస్టిక్ వస్తువుల వినియోగంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర @ 2047 సాకా రంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గారపాటి సతీష్‌బాబు మాట్లాడుతూ అమ్మ అసోసియేషన్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆటోనగర్, గవర్నర్‌పేటలో ఆటోమొబైల్ దుకాణాల్లో పనిచేసే సిబ్బంది, కుటుంబాల విద్యార్థులకు ఇప్పటివరకు రూ. కోటికిపైగా ఆర్థిక సహాయంతో పాటు నోట్ పుస్తకాలను అందించడం జరిగిం దన్నారు. కానూరులో రూ. 60 లక్షలతో వృద్ధాశ్రమాన్ని నిర్మించి అనేకమంది వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో, బుడమేరు వరదల సమయంలోనూ ఇలా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఓ సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన డా. జి.లక్ష్మీశ ఈరోజు ఓ ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవల చేసే స్థాయికి ఎదగడం మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకట సుబ్బారావు, దోనేపూడి దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి సుంకర చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి కె.దుర్గామల్లి కార్జునరావు, కార్యవర్గ సభ్యులతో పాటు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మిరియాల వెంకటేశ్వరరావు, జిల్లా రెడ్‌క్రాస్ వైస్ ఛైర్మన్ డా. వెలగాజోషి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ వినియోగదారులకు అవగాహన



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** కన్స్యూమర్ గ్రీవెన్స్ ఫోరం(సి.జి.ఆర్.ఎఫ్) విజయవాడ వారి ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారులకు అవగాహన సదస్సును నిర్వహించనున్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బి.శ్రీనివాసరరావు ఆదివారం తెలిపారు. హనుమాన్ జంక్షన్‌లోని ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్(రాయల్ హంపి) విజయవాడ రోడ్డులో జరిగే ఈ కార్యక్రమము మంగళవారం ఉదయం 10:30గంటల నుండి మధ్యాహ్నం 1:30గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమములో సి.జి.ఆర్.ఎఫ్ చైర్మన్ విక్టర్ ఇమ్మాన్యుయేల్, ఫార్మర్ డిస్ట్రిక్ట్ – సెషన్స్ జడ్జి, ఫోరం సభ్యులు, సూపరింటెండింగ్ ఇంజనీర్, మచిలీపట్నం, విద్యుత్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను వ్రాతపూర్వకంగా సర్వీస్ కనెక్షన్ నెంబర్, పూర్తి అడ్రస్, సెల్ నెంబర్‌తో అర్జీ ఇచ్చి సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు హెచ్చుతగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఇతర అన్ని సమస్యలు పరిష్కరిస్తారని తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈఈ శ్రీనివాసరరావు కోరారు.

## అదృశ్యమైన వృద్ధురాలు శవమై...





**కోడూరు మేజర్ న్యూస్:** కోడూరు మండల శివారు కృష్ణపురం గ్రామంలో అదృశ్యమైన వృద్ధురాలు చెరువులో శవమై తేలింది. గ్రామానికి చెందిన చందన రాంప్రసాదం (90) శుక్రవారం రాత్రి కనిపించడం లేదని రాంప్రసాదం మనవడు మనోజ్ శనివారం కోడూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆదివారం కృష్ణాపురం గ్రామంలో ఆమె ఇంటి సమీపంలోని చెరువులో వృద్ధురాలి మృతదేహం లభ్యమైనట్లు ఇంచార్జ్ ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలి



**నందిగామ, జులై 20, మేజర్ న్యూస్:** పట్టణ శివారు రమణ కాలనీ ఎదురుగా ప్రభుత్వ భూమి అక్రమ గురవుతుందని నందిగామ ప్రాంతానికి చెందిన బండారు శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారంనాడు పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ డివిఆర్ కాలనీ వద్ద సర్వే నెం. 793లో సూర్యదేవర పూర్ణయ్య వారు, ఆక్రమించుకని ప్రహరీ గోడ నిర్మించుకొని ఉన్నారు. సదరు ఈ విషయం రెవెన్యూ డివిజినల్ అధికారికి 6830: ఏటీఆర్ 202 305 19373. 19.05.2023 ఫిర్యాదు చేసి ఉన్నాను. దరిమిల సంద్ర్యదేవర పూర్ణయ్యను ఎమ్మార్వో కార్యాలయం పిలిసి అధికారులు ఆఫీస్కా పిరిది అడుగగా, అది ప్రభుత్వ భూమి (పుంత) అని తెలియక కట్టుకొని ఉన్నాను. దీనిపై ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్న నాకు అభ్యంతరం లేదని ఎమ్మార్వోకి స్టేట్మెంట్ ఇచ్చి ఉన్నారు. ఎమ్మార్వో వారు నందిగామ పురపాలక సంఘం కమిషనర్ కు ఆక్రమించుకున్న స్థలాన్ని, గోడని తీసివేసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని డిసెంబర్ 11 2003 తెలిపారు. కమిషనర్ రెండు సం.లు ఎలాంటి చర్యలు తీసుకోవడం మేము పలుమార్లు కమిషనర్ సంప్రదించగా బిజీలో ఉన్నాము, తర్వాత చూద్దామని దాటవేస్తున్నారు. దీనికి సంబంధించిన కాపీలను జతపరుస్తున్నాను, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పట్టించుకోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని బండారు శ్రీనివాస్ కోరారు.

## న్యూ కాలనీ పాఠశాలకు వాటర్ డ్రమ్ము అందజేత



**నందిగామ, జూలై 20, మేజర్ న్యూస్:** పట్టణంలోని న్యూ కాలనీ పాఠశాలకు వాటర్ డ్రమ్మును నందిగామ వాస్తవ్యులు జనరల్ స్టోర్ అధినేత సముద్రాల సీతారాం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాసరావు, షేక్ ఖాజా, చంద్రిక, పుష్పవతి ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ లంకమ్మ తల్లికి ఆషాఢ సారె సమర్పణ





**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** దివిసీమకు కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామదేవత శ్రీ లంకమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ కు వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఆదివారం ఆషాడ మాసం చివరి రోజులు కావడంతో 9వ వార్డు మహిళలు పెద్ద ఎత్తున మేళతాళాలతో ఊరేగింపుగా ఆషాఢ సారె ను తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. 6వ వార్డులోని చింతలపూడి వంశస్థులు పెద్ద ఎత్తున డప్పు,కోలాటాలు, మేళ తాళాలతో పసుపు, కుంకుమ, చీర, సారేలతో భారీ ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి సారీ సమర్పించారు. లంకమ్మ మాన్యం ప్రాంతానికి చెందిన మహిళలు భారీ ఊరేగింపుతో రంగులు చల్లుకుంటూ, డప్పు కోలాటాలకు అనుగుణంగా నృత్యాలు చేసుకుంటూ ఎడ్ల బండ్ల పై ఆషాఢ సారెతో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకొని లలిత సహస్రనామ పారాయణం చేసి అమ్మవారికి ఆషాడ సారి సమర్పించారు. భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాస్ స్వయంగా పర్యవేక్షించారు.



## అశేషంగా తరలివచ్చిన శ్రీకొండలమ్మ భక్తులు



**గుడ్లవల్లేరు జూలై 20 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఆషాడమాసం సంధర్భముగా ఆదివారం కూడా అగుట వలన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తరించినారు. శ్రీ అమ్మవారిని సుమారు 20,000 పైగా భక్తులు దర్శించుకొనినారు. అత్యధిక స్థాయిలో భక్తులు శ్రీ అమ్మవారికి పాలపొంగళ్ళు సమర్పించి, వారి యొక్క మొక్కుబడులు తీర్చుకొనినారు. శ్రీ కొండలమ్మ అమ్మవారికి వందలాది భక్తులు స్వయముగా ఆషాడ సారె సమర్పించినారు. శ్రీ అమ్మవారి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులకు తాగు నీరు, శానిటేషన్ ఏర్పాట్లు, ఏ విధమైన అసౌకర్యములు కలగకుండా దర్శనం చేసుకొనుటకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఏర్పాట్లు పర్యవేక్షించినారు. శ్రీ అమ్మవారిని ధర్శించుకోనుటకు విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేయటమైనది. శ్రీ కొండలమ్మ అమ్మవారి దర్శనమునకు విచ్చేసిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యములు, అవాంఛనీయ, సంఘటనలు కలగకుండా గుడ్లవల్లేరు ఎస్ఐ, వారి సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాట్లు చేసినారు. అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండల రావు తెలిపారు.

## శాకంబరీ అలంకరణలో రెడ్డంకమ్మ తల్లి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** పద్మ శాలీల కులదైవం బట్టు వంశస్థుల దేవత రెడ్డంకమ్మ తల్లి శాకంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం స్థానిక తొమ్మిదవ వార్డులోని సాలిపేటలో కొలువై ఉన్న అమ్మవారిని ఆషాడ మాస ఉత్సవాలలో భాగంగా భక్తులకు శాకంబరీ అమ్మవారి గా అలంకరించారు. ఆలయ అర్చకులు బట్టు నరసింహారావు పలు రకాల కూరగాయలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా బట్టు వారి వంశస్తులతో పాటు తొమ్మిదవ వార్డులోని పలువురు మహిళలు అమ్మవారికి ఆషాడ సారి భక్తి శ్రద్ధలతో సమర్పించి లలిత సహస్రనామ పారాయణం సామూహికంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించారు.

## బెజవాడ వారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఆషాడం సారె



**గన్నవరం (రావిచర్ల), జూలై 20, మేజర్ న్యూస్ :** పాత రావిచెర్ల గ్రామంలో వేంచేసి ఉన్న బెజవాడ వారి ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ఆషాడం సారె సమర్పించడం జరిగింది. అమ్మవారికి సారె సమర్పణ ఊరేగింపు కన్నులపండువగా జరిగింది. మహిళలంతా నోరూరించే పిండివంటలు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. బెజవాడ వారి ఆడపడుచులు పల్లెర్లమూడి, రేమల్లె, బండారుగూడెం, విజయవాడ, తోటపల్లి, కీర్తిరాయన గూడెం, నందమూరు ఈదులగూడెం,



గొల్లపల్లి, సింగారం గ్రామాల భక్తులు, గ్రామంలోని భక్తులతో కలిసి సారే తో గ్రామంలోని గంగానమ్మ తల్లి గుడి, రామాలయం, ఆంజనేయ స్వామి గుడి దర్శించి వీధుల్లో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వరకు విచ్చేసి మహిళలందరూ సామూహికంగా అమ్మవారికి ఒడిబియ్యం, సారె సమర్పించారు. అమ్మవారికి సారే సమర్పించిన అనంతరం భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ గంగానమ్మకు యలమంచిలి దంపతుల సారె



**గుడ్లవల్లేరు జూలై 20 మేజర్ న్యూస్ :** మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరం నుంచి ఆ మందిర వ్యవస్థాపకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ గంగానమ్మ తల్లికి ఆషాఢం సారెను సమర్పించారు. అధికసంఖ్యలో ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. మేళ తాళాలతో ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి యలమంచిలి లక్ష్మీ సారెను భక్తిప్రపత్తులతో సమర్పించారు. అమ్మవారి పూజల్లో మహిళా భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## యల్లారమ్మ తల్లికి సారె సమర్పించిన భక్తులు



**నాగాయలంక జులై 20 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామములోని సబ్బినేని వారి బజారులో కొలువైన యల్లారమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో అమ్మవారికి ముత్తయిదువులు, ఆడపడుచులు గ్రామ మహిళలలు అమ్మవారి భక్తులు పాల్గొని యల్లారమ్మ అమ్మవారిని భక్తి పారవశ్యంతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేధ్యం పసుపు, కుంకుమ సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు.

## హర హర భవ నామస్వరనతో మారుమోగిన నగరం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ ఉల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆడి కృత్తిక కావడి సేవా కార్యక్రమంలో పాల్గొంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. మచిలీపట్నం నగరంలో హర హర భవ నామస్వరనతో మారుమోగింది. ఆదివారం మేకవానిపాలెం నాగేంద్ర స్వామి ఆలయంలో వారు ప్రతి సంవత్సరము ఆషాడ మాసం లో నిర్వహించే ఆడి కృత్తిక కావడి సేవా మహోత్సవం వేలాదిమంది భక్తులతో సాంప్రదాయ పరమైన పసుపు రంగు దుస్తులతో, వాయిద్య కోలాటం లతో ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సేవలో దంపతులు స్వామి వారికి సమర్పించవలసిన అభిషేక ద్రవ్యములు కావిడ రూపమున మోసుకొని స్వామివారికి సమర్పించుట వలన భక్తులు కోరిన కోర్కెలు నెరవేస్తాడని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా మేకవానిపాలెం శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.

## శ్రీదుర్గాపార్వతీ అమ్మవారికి ఆషాడ సారె



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం లక్ష్మీపురం లోని శ్రీదుర్గాపార్వతీ సమేత సోమేశ్వర స్వామి వారి ఆలయం లో అమ్మవారికి మహిళలు ఆషాడ సారె సమర్పించారు. భక్తిశ్రద్ధలతో శ్రీ పార్వతీ అమ్మవారికి ఆషాడ సారెను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు భమిడి పాటి బాలసుబ్రహ్మణ్యం, ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావులకు అమ్మవారి సారెను అందించి ప్రత్యేక పూజలు జరిపిం చుకున్నారు. ఈవో దంపతులు కుటుంబ సమేతంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చల్లపల్లిలో గ్రామదేవత శ్రీసంపటాలమ్మ అమ్మవారికి భక్తులు సారె సమర్పించగాఆలయ పూజారి చల్లపల్లి కోటేశ్వరరావు దంపతులు పూజలు చేశారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు చందర్లపాడు, ఇబ్రహీంపట్నం, ఏ.కొండూరు, మైలవరం, విసన్నపేట, గంపలగూడెం మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999